# దేశంలో పట్టు ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ స్థానం ఎంత?

గ్రూప్స్

జనరల్ స్టడీస్

ఏపీ ఎకానమీ

### మాదిరి ప్రశ్నలు

1. ఇ – ప్రగతికి సంబంధించి కింది వాటిలో సరైన వాక్యం ఏది?
 i) 33 శాఖలు, 315 ఏజెన్సీలు, 745 సేవలను కలిపి రూపొందించిన ఒక బృహత్తర కార్యక్రమం
 ii) ఉచిత సమాచారం అందించడం ద్వారా పౌరులకు, వ్యాపారులకు సేవలు అందిస్తుంది
 iii) దేశంలో మొదటిసారిగా ఇలాంటి ప్రాజెక్టును ఏపీలో ప్రారంభిస్తున్నారు
 1) i, ii మాత్రమే 2) i, iii మాత్రమే
 3) ii, iii మాత్రమే 4) i, ii, iii
2. కింది వాటిలో 'ఇ-గవర్నెన్స్'కు సంబంధించిన అంశం ఏది?
 i) ఇ – కేబినెట్
 ii) బయోమెట్రిక్ ఆధారిత ప్రజా పంపిణీ వ్యవస్థ
 iii) మీ భూమి iv) మీ కోసం
 1) i, ii మాత్రమే 2) ii, iv మాత్రమే
 3) i, iii మాత్రమే 4) i, ii, iii, iv
3. ఆంధ్రప్రదేశ్ పట్టణ జనాభా శాతం ఎంత?
 1) 34.64 శాతం 2) 42.46 శాతం
 3) 38.26 శాతం 4) 29.47 శాతం
4. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1000 మెగావాట్ల సామర్థ్యం ఉన్న సోలార్ పార్కులను ఏ జిల్లాల్లో ఏర్పాటు చేస్తోంది?
 1) అనంతపురం 2) కర్నూలు
 3) కడప 4) పైవన్నీ
5. జతపరచండి.
 నగరాలు
 i) ఉత్పాదక నగరాలు
 ii) సమ్మిళిత నగరాలు
 iii) సుస్థిర నగరాలు
 iv) స్మార్ట్ నగరాలు
 అందుబాటులో ఉన్న సేవలు
 a) అంతర్జాతీయ హబ్‌లుగా అవతరించి, అధిక ఉపాధి అవకాశాలు కల్పిస్తాయి
 b) ప్రాథమిక సేవలు అందుబాటులో ఉంటాయి
 c) సహజ వనరుల వినియోగం, వాటి సంరక్షణ పెంపొందించడం
 d) సామర్థ్య పెంపుదల ద్వారా ప్రజల జీవన ప్రమాణాల్లో నాణ్యత పెంచడం
 1) i - a, ii - b, iii - c, iv - d
 2) i - b, ii - c, iii - a, iv - d
 3) i - d, ii - b, iii - c, iv - a
 4) i - c, ii - b, iii - d, iv - a
6. 'పీజోమీటర్'ను దేని కోసం ఉపయోగిస్తారు?
 1) జల మట్టాల పర్యవేక్షణ
 2) ముడి చమురు అన్వేషణ
 3) విద్యుత్ చౌర్యాన్ని నిరోధించే పరికరం
 4) పైవేవీ కావు
7. 2015–16 ఆర్థిక సర్వే ప్రకారం.. పంచాయతీరాజ్ విభాగానికి సంబంధించి సరైంది?
 i) 659 గ్రామ పంచాయతీల్లో ఘన వ్యర్థాల నిర్వహణ
 ii) డిజిటల్ పంచాయతీలు
 iii) స్మార్ట్ విలేజ్‌ల నేపథ్యంలో గ్రామ పంచాయతీల ప్రణాళిక రూపకల్పన
 iv) 659 పంచాయతీల్లో ఎల్.ఇ.డి. వీధి లైట్ల ఏర్పాటు
 1) i, iii మాత్రమే 2) i, ii మాత్రమే
 3) ii, iii మాత్రమే 4) i, ii, iii, iv
8. 2015–16 ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సర్వే ప్రకారం.. సముద్ర చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ స్థానం ఎంత?
 1) 1 2) 4 3) 2 4) 3
9. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
 i) నైరుతి రుతుపవనాల కాలంలో రాష్ట్ర సాధారణ వర్షపాతం 600 మి.మీ.
 ii) 2015–16 నైరుతి రుతుపవనాల వల్ల కురిసిన వర్షపాతం 523 మి.మీ.
 iii) ఈశాన్య రుతుపవనాల కాలంలో సాధారణ వర్షపాతం 400 మి.మీ.
 iv) 2015–16లో ఈశాన్య రుతుపవనాల కాలంలో కురిసిన వర్షపాతం 287 మి.మీ.
 1) i, iii మాత్రమే 2) ii, iii మాత్రమే
 3) i, iv మాత్రమే 4) i, ii మాత్రమే
10. రైతులు తమ ఉత్పత్తులను తక్కువ ధరకు విక్రయించుకోకుండా నిరోధించడానికి కింది వాటిలో ఏ పథకం ద్వారా రుణ సదుపాయాన్ని కల్పిస్తారు?
 1) రైతు దేవోభవ పథకం
 2) రైతుబంధు పథకం
 3) రైతన్న పథకం
 4) రైతు ఆపద్బాంధు పథకం
11. ప్రఖ్యాత 'పెమండు (PEMANDU)' నమూనా ఏ దేశానికి సంబంధించింది?
 1) సింగపూర్ 2) జపాన్
 3) మలేషియా 4) చైనా
12. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ సమ్మిళిత వృద్ధి ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం అందిస్తున్న సంస్థ?
 1) జపాన్ బ్యాంక్
 2) ప్రపంచ బ్యాంక్ 3) నాబార్డ్
 4) ఆసియా అభివృద్ధి బ్యాంకు
13. కింది వాటిలో సరైన వాక్యం ఏది?
 i) ప్రతి వెయ్యి మంది వ్యక్తుల్లో ఉద్యోగిత పొందిన వ్యక్తుల సంఖ్యను 'శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు' అంటారు
 ii) ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం శ్రామికుల్లో సుమారు 94 శాతం మంది అసంఘటిత రంగంలో ఉన్నారు
 iii) ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ, పట్టణ ప్రాంతాలు రెండింటిలోనూ 'శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు' పెరిగింది
 1) i మాత్రమే 2) i, ii మాత్రమే
 3) i, iii మాత్రమే 4) i, ii, iii
14. డిజిటల్ అక్షరాస్యతా కార్యక్రమానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
 i) మైక్రోసాఫ్ట్, ఐడియా సంస్థల సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది
 ii) ఈ కార్యక్రమాన్ని డ్వాక్రా సభ్యుల కోసం 2015 నవంబర్ 19న విజయవాడలో ప్రారంభించారు
 iii) 2016 మార్చిలోపు స్వయం సహాయక బృందాల మహిళలను ఐటీ అక్షరాస్యులుగా మార్చడం ఈ కార్యక్రమ లక్ష్యం
 1) i మాత్రమే 2) ii మాత్రమే
 3) iii మాత్రమే 4) ii, iii మాత్రమే
15. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టు పరిశ్రమ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ ఎక్కడ ఉంది?
 1) హిందూపూర్ 2) పులివెందుల
 3) కర్నూలు 4) శ్రీకాకుళం
16. దేశంలో పట్టు ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ స్థానం?
 1) 1 2) 2 3) 3 4) 4
17. ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి 'ఎక్స్ – సిటు బయోడైవర్సిటీ పార్కు'ను ఎక్కడ ఏర్పాటు చేశారు?
 1) రాజమహేంద్రవరం 2) తిరుపతి
 3) విశాఖపట్నం 4) కాకినాడ
18. కింది వాటిలో 'బయోపైరసీ'కి గురయ్యేది?
 1) రెండు తలల పాము
 2) నక్షత్ర తాబేలు 3) ఎర్ర చందనం
 4) పైవన్నీ
19. కింది వాటిలో ఏ సరస్సును 1971లో ఇరాన్‌లో జరిగిన 'రామ్సర్ కన్వెన్షన్'లో గుర్తించారు?
 1) పులికాట్ 2) కొల్లేరు
 3) చిలుకా 4) వులార్
20. భారత్‌లో అటవీ విస్తీర్ణం దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ ఎన్నో స్థానంలో ఉంది?
 1) 4 2) 2 3) 9 4) 3
21. కింద పేర్కొన్న ఏ జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో 'ఆయిల్ పామ్'ను సాగు చేస్తున్నారు?
 1) తూర్పు గోదావరి
 2) పశ్చిమ గోదావరి
 3) చిత్తూరు 4) విశాఖపట్నం
22. 'రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్' (ఆర్జీయూకేటీ)కి సంబంధించి కింది వాటిలో సరైన వాక్యం ఏది?
 i) గ్రామీణ యువత విద్యా అవసరాలను తీర్చడం కోసం దీన్ని ఏర్పాటు చేశారు
 ii) నూజివీడు, ఆర్.కె. వ్యాలీ, ఒంగోలు, శ్రీకాకుళం ప్రాంతాల్లో దీని క్యాంపస్‌లు ఉన్నాయి
 iii) ఐటీ, ఇంజనీరింగ్, సైన్స్ విభాగాల్లో బోధన, పరిశోధనలు నిర్వహించడం దీని ప్రధాన లక్ష్యం
 iv) ఆర్జీయూకేటీ క్యాంపసుల్లో ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ డిగ్రీ కోర్సును బోధిస్తారు
 1) i, ii మాత్రమే 2) i, iv మాత్రమే
 3) i, iii మాత్రమే 4) i, ii, iii, iv
23. 'డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్యసేవ' పథకానికి సంబంధించి కింది వాటిలో సరైన వాక్యం?
 i) దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఆరోగ్య ఖర్చులను అందించడం ఈ పథకం ముఖ్యోద్దేశం
 ii) ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానంలో ఈ పథకం పనిచేస్తోంది
 iii) చికిత్స వ్యయపరిమితి రూ. 2.5 లక్షలు
 iv) కొత్తగా చికిత్స జాబితాలో 100 వ్యాధులను చేర్చడం ద్వారా ఈ పథకం పరిధిలోకి వచ్చే మొత్తం వ్యాధుల సంఖ్య 1083కు చేరింది
 1) i మాత్రమే 2) i, ii మాత్రమే
 3) i, ii, iii మాత్రమే 4) i, ii, iii, iv
24. 'సర్వ శిక్షా అభియాన్' పథకం అమల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వాటాల నిష్పత్తి?
 1) 60 : 40 2) 50 : 50
 3) 75 : 25 4) 80 : 20
25. కింది వాటిలో సరైన వాక్యం ఏది?
 i) ఆంధ్రప్రదేశ్‌ను 'నదీ రాష్ట్రం' అని పిలుస్తారు
 ii) ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాజెక్టుల ద్వారా 130.72 టీఎంసీల నీటిని వినియోగించుకోవచ్చు
 iii) 2015–16 నుంచి 2017–18 మధ్య ఏడు ప్రాజెక్టులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు
 iv) భూగర్భ జలాలను అధికంగా వినియోగిస్తున్న గ్రామాలను ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి, చెట్టు చట్టం (APWALTA) కింద నోటిఫై చేశారు
 1) i, ii మాత్రమే 2) ii, iii మాత్రమే
 3) i, ii, iii మాత్రమే 4) i, ii, iii, iv
26. కింది వాటిలో సరైన వాక్యం ఏది?
 i) ఆంధ్రప్రదేశ్‌లో ఆహారధాన్యాల ఉత్పత్తి 2014–15లో 160 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా, 2015–16లో 137.56 లక్షల మెట్రిక్ టన్నులు ఉంటుందని అంచనా వేశారు
 ii) వ్యవసాయ రంగం ప్రతికూల వృద్ధి రేటును నమోదు చేసుకుంది
 iii) సేవల రంగం 2014–15తో పోల్చినప్పుడు 2015–16లో 11.39 శాతం వృద్ధిని సాధించింది
 iv) 2015–16 ఆర్థిక సంవత్సరంలో మైనింగ్ & క్వారీయింగ్ 10.98 శాతం, మాన్యుఫ్యాక్చరింగ్ 10.82 శాతం, నిర్మాణ రంగం 9.46 శాతం వృద్ధిని సాధించాయి
 1) ii, iii మాత్రమే 2) i, iii మాత్రమే
 3) i, iv మాత్రమే 4) i, ii, iii, iv
27. 2015–16 ముందస్తు అంచనాల ప్రకారం ప్రస్తుత ధరల వద్ద ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం?
 1) రూ. 95,689 2) రూ. 1,07,532
 3) రూ. 1,01,600 4) రూ. 1,25,420
28. ఆంధ్రప్రదేశ్‌లో 2015–16 పన్ను రాబడులను జతపరచండి.
 పన్ను
 a) అమ్మకం పన్ను
 b) రాష్ట్ర ఎక్సైజ్ సుంకం
 c) మోటారు వాహనాలపై పన్ను
 d) స్టాంపులు, రిజిస్ట్రేషన్లు
 మొత్తం పన్ను రాబడిలో వాటా
 i) 74 శాతం
 ii) 11 శాతం
 iii) 4 శాతం
 iv) 8 శాతం
 1) a - i, b - iii, c - iv, d - ii
 2) a - i, b - ii, c - iii, d - iv
 3) a - i, b - iv, c - iii, d - ii
 4) a - i, b - ii, c - iv, d - iii
29. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీఎస్‌డీపీలో అప్పు శాతం 2014–15లో 29.36 శాతం ఉండగా 2015–16లో ఎంత శాతానికి తగ్గింది?
 1) 28.19 శాతం 2) 29.18 శాతం
 3) 27.19 శాతం 4) 26.72 శాతం
30. రాష్ట్ర మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో అడవుల విస్తీర్ణం ఎంత శాతం?
 1) 23.04 శాతం 2) 24.05 శాతం
 3) 22.06 శాతం 4) 21.07 శాతం
31. 2015 జులై 17న 'రాష్ట్ర స్థాయి వన మహోత్సవం'ను ఎక్కడ నిర్వహించారు?
 1) కృష్ణా జిల్లా 2) విజయనగరం
 3) విశాఖపట్నం 4) శ్రీకాకుళం
32. 2011 జనాభా లెక్కల ప్రకారం.. రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగల జనాభా ఎంత?
 1) 26.40 లక్షలు 2) 27.40 లక్షలు
 3) 28.40 లక్షలు 4) 29.60 లక్షలు
33. కింది వాటిలో సరైన వాక్యం ఏది?
 i) వృద్ధులు, వితంతువులు, నేత కార్మికులు, గీత కార్మికులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులకు అందించే నెలవారీ పెన్షన్‌ను రూ. 200 నుంచి రూ. 1000కి పెంచారు
 ii) 40 నుంచి 79 శాతం వైకల్యం ఉన్న వారికి ఇచ్చే పెన్షన్‌ను రూ. 500 నుంచి రూ. 1000కి పెంచారు
 iii) 80 శాతానికి పైగా వైకల్యం ఉన్నవారికి రూ. 1500 పెన్షన్‌ను అందిస్తున్నారు
 iv) ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా 43 లక్షల మంది పెన్షనర్లకు ఏడాదికి రూ. 5400 కోట్లు చెల్లిస్తున్నారు
 1) i, iii మాత్రమే 2) i, ii మాత్రమే
 3) ii, iii, iv మాత్రమే
 4) i, ii, iii, iv
34. స్వచ్ఛ భారత్ మిషన్‌ను 2014 అక్టోబర్ 2న ప్రారంభించిన తర్వాత 'స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్'ను ఏ తేదీన ఏర్పాటు చేశారు?
 1) 2015 జూన్ 1 2) 2015 జులై 12
 3) 2015 మే 1 4) 2015 ఆగస్టు15
35. కింది వాటిలో సరైన వాక్యం ఏది?
 i) ఆధార్ నమోదుకు యూఐడీఏఐ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది
 ii) ఆంధ్రప్రదేశ్‌లో నివసించే ప్రజల ఆధార్ నమోదుకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తోంది
 iii) ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 4.95 కోట్ల జనాభాకు గాను 4.84 కోట్ల విశిష్ట గుర్తింపు సంఖ్యలను కల్పించారు
 iv) 2015 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో 1260 ఆధార్ నమోదు కేంద్రాలు పని చేస్తున్నాయి
 1) i, ii, iii మాత్రమే 2) i, ii మాత్రమే
 3) ii, iii మాత్రమే 4) i, ii, iii, iv

### సమాధానాలు

1) 4; 2) 4; 3) 4; 4) 4;
5) 1; 6) 1; 7) 4; 8) 2;
9) 1; 10) 2; 11) 3; 12) 2;
13) 4; 14) 1; 15) 1; 16) 2;
17) 3; 18) 4; 19) 2; 20) 3;
21) 2; 22) 4; 23) 4; 24) 1;
25) 4; 26) 4; 27) 2; 28) 2;
29) 1; 30) 1; 31) 1; 32) 2;
33) 4; 34) 3; 35) 4.